**09T(A)**

This Question Paper contains 4 Printed Pages.

| Question Booklet Sl. No. |
|---|
| |

# TELUGU
## (Second Language)
## (Parts A and B)

*Time : 3 Hours ]* *Roll Numbe. . _ .* *[ Maximum Marks : 80*

***Instructions :***

1. *Answer the questions under **Part – 'A'** on a separate Answer Book.*
2. *Write the Answers to the Questions under **Part – 'B'** on the Question Paper itself in the space provided and attach it to the Answer Book of **Part – 'A'**.*

---

## PART - A

***Time : 2 Hours 30 Minutes ]*** ***[ Marks : 60***

విద్యార్థులకు సూచనలు :

1. జవాబులు రాయడానికి ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణముగా చదివి అవగాహన చేసుకోండి.
2. పార్ట్ 'ఏ' లోని ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను జవాబు పత్రములో రాయండి.
3. పార్ట్ 'బి' లో ఇచ్చిన అన్ని ప్రశ్నలకు జవాబులను అందులోనే రాసి పార్ట్ – 'ఏ' జవాబు పత్రముతో జతచేయండి.

**I.** అవగాహన - ప్రతిస్పందన **(20 మార్కులు)**

(అ) కింది పేరాను చదువండి. **5×1=5**

బకాసురుడనే ఓ రాక్షసుడు ఉంటాడు. వాడు రోజూ ఊరిమీద పడి చేతికందిన వాడిని పట్టుకొని కరకర నమిలేస్తుంటే ఊరంతా హడలిపోయి వాడితో ఒక ఒప్పందం చేసుకొంటారు. నిత్యం ఓ బండెడన్నం, బండికి కట్టిన దున్నలు, బండికట్టుకొని వెళ్ళిన మనిషివాడికాహారం అవుతారని, ఇలా విచ్చల విడిగా ఊరిమీదపడి తినకూడదని! బకుడు ఒప్పుకుంటాడు . బకుడి విందు వంతు ప్రకారం నిత్యం ఒక్కో ఇంటికి వస్తూంటుంది. వంతు తగిలిన ఇంటివారి శోకం వర్ణించడం ఎవరి తరం ? అలాంటి శోకమే ఇప్పుడు ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులూ

Roll Number : ___

అనుభవిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. బండిలో అన్నం, బండికి కట్టిన జీవాలు, బండి తోలిన మనిషి వాడికాహారమైపోయినట్లే – ఒక ఆడపిల్ల పెళ్ళిచేసి పంపేటప్పటికి వరకట్నమనే ఈ బకుడికి ఆహారమౌతున్నారు ఆడపిల్ల తల్లిదండ్రులు. ఆడపిల్లను అత్తవారింటికి పంపి సర్వం కోల్పోతున్నారు. ఆనాడు బకుడి వధకు భీముడిని పంపింది కుంతీదేవి ! వరకట్నమనే ఈ బకుడి సంహారానికి ఇంకా భీముడు పుట్టలేదు.

పై పేరా ఆధారంగా కింది వాక్యాల్లోని 'తప్పు' (×) 'ఒప్పు' (✓) లను గుర్తించండి.

(1) బకాసురుడనే రాజు ఉండేవాడు. [ ]

(2) ఊరంతా బకుడితో ఒక ఒప్పందం చేసుకుంటారు. [ ]

(3) వంతు తగిలిన ఇంటి వారు సంతోషంతో బకుడికి ఆహారం పంపేవారు. [ ]

(4) బకుడి వధకు కుంతీదేవి భీముడిని పంపింది. [ ]

(5) వరకట్నమనే బకుడి సంహారానికి భీముడు పుట్టాడు. [ ]

(ఆ) కింది వాటిలో ఏదైనా ఒక పద్యాన్ని పూరించండి. **1×5=5**

(6) అల్పుడెపుడు ..................................

..................................

..................................

.................................. వినురవేమ।

(లేదా)

ఎండన్ ..................................

..................................

..................................

.................................. భక్షింతమే.

Roll Number :

(ఇ) కింది గద్యాన్ని చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×2=10

చీనాబ్ వంతెన భారతదేశంలోని జమ్మూ – కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో నిర్మించబడిన ఒక విశేషమైన రైల్వే వంతెన. ఇది చీనాబ్ నది పై నిర్మించబడింది. ఈ వంతెనను భారత రైల్వే కోసం కాశ్మీర్ రైల్వే ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన ఇదే. వంతెన ఎత్తు నది పై నుండి సుమారు 359 మీటర్లు (1,178 అడుగులు) ఉంటుంది. ఈ వంతెన పొడవు 1,315 మీటర్లు. ఇది ఢిల్లీ కుతుబ్ మినార్ కంటే దాదాపు 5 రెట్లు ఎత్తుగా ఉంటుంది. భూకంపాలు, బాంబు దాడులు, తుపాకీ కాల్పులను తట్టుకునే రీతిలో దీన్ని ప్రత్యేకంగా రూపొందించారు.

జమ్మూ – కాశ్మీర్‌లో రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా ఈ వంతెన ఒక గొప్ప విజయంగా నిలుస్తోంది. ఇది భారతదేశ ఇంజనీరింగ్ ప్రతిభకు ప్రపంచానికి ఒక గుర్తుగా నిలుస్తోంది. పర్యాటకులకు ఇది ప్రత్యేక ఆకర్షణ.

ప్రశ్నలు :

(7) చీనాబ్ వంతెన ఎక్కడ నిర్మించబడింది ?

(8) ఈ వంతెన వేటిని తట్టుకునేలా రూపొందించారు ?

(9) చీనాబ్ వంతెన పొడవు ఎంత ?

(10) ఈ వంతెన దేనికి విజయంగా నిలుస్తోంది ?

(11) ఈ వంతెన ఏ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు ?

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

(40 మార్కులు)

స్వీయ రచన :

(32 మార్కులు)

(అ) కింది ప్రశ్నలకు 4 నుండి 6 వాక్యాలలో జవాబులు రాయండి. 4×4=16

(12) శ్రీకృష్ణుడు తన స్నేహితులతో కలిసి చద్ది ఏ విధంగా తిన్నాడో తెల్పండి.

(13) కనుపర్తి రామచంద్రాచార్యులు గురించి రాయండి.

(14) మూఢనమ్మకాలు అంటే ఏమిటో తెల్పండి.

(15) మీరు ఇంటి వాతావరణంలో అలవరచుకున్న మంచి గుణాలను గురించి రాయండి.

Roll Number :

(అ) కింది ప్రశ్నలకు 10 వాక్యాలలో జవాబులు రాయండి. 2×8=16

(16) ఉన్నత లక్ష్యం కోసం మానవుడు ఏ విధంగా కృషి చేయాలో రాయండి.

(లేదా)

వీధులను ఊడ్చి శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికుల సేవలోని గొప్పతనాన్ని వివరించండి.

(17) పొడుపుకథ అంటే ఏమిటి ? వివిధ ప్రాంతాలలో వాటిని ఏమని పిలుస్తారో తెలుపుతూ, మీకు తెలిసిన ఒక పొడుపుకథను, దాని జవాబును రాయండి.

(లేదా)

చెంబర్తి కళాకారుల ప్రతిభను సొంతమాటల్లో వివరించండి.

సృజనాత్మకత (8 మార్కులు)

ఇ) కింది వాటిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1×8=8

(18) "విజయానికి శ్రమ ఎంతో ముఖ్యం" అని తెలుపుతూ మిత్రునికి/మిత్రురాలికి 'లేఖ' రాయండి.

(19) మీ పాఠశాలలో జరిగే "చదరంగం ఆటల పోటీ"లకు అందరినీ ఆహ్వానిస్తూ "ఆహ్వాన పత్రం" తయారుచేయండి.

(20) "పిసినారి తాను సంపాదించిన దానిని తాను తినడు. ఇతరులకు పెట్టడు, చివరకు అది వేరెవరి పాలో అవుతుంది". ఈ విషయం తెలిపేటట్లు చక్కని 'కథ' రాయండి.